# 1982వ సంవత్సరం

ఆ రోజు రిజల్ట్స్ వచ్చేయి. నేను పదో తరగతి పాసయ్యాను. నా ఫ్రెండ్స్ రమణి, సాయిప్రభ ఇద్దరూ ఫెయిలయ్యారు. వాళ్ళిద్దరూ ఒకరు సంతోషి మాతకి, మరొకరు సత్యసాయి బాబాకి మొక్కుకున్నారు.

వాకు ఆ ఇద్దరు దేవుళ్ళంటే అయిష్టత అను కుంటున్నారేమో. అదేం లేదు. అయితే ఎందుకో తెలీదుగానీ వాకు మాత్రం రాముడంటేనే ఇష్టం.



అన్నీ మా వీథిలో జరిగేవి. అయితే శ్రీరామ నవమి ఉత్సవాలకి మాత్రం హడావుడి మరీ ఎక్కువగా వుండేది.

డబ్బు దగ్గిర నేను కొంచెం స్ట్రిక్టే. ఎందుకంటే మా అమ్మ నన్ను కష్టపడి పెంచింది. అయినా మా ఇంటికి ఎవరు చందాల కొచ్చినా ఇస్తూ వుండేదాన్ని. అందులోనూ రామాలయం స్టిక్కర్లు, రాముడు బాణం సంధించే ఫోటోలు తెచ్చేవారేమో నేనసలు కాదలేకపోయే దాన్ని. మరి నేను రాముడి భక్తురాలినని తెలుసుకున్నారో లేక అందరి దగ్గరకీ ఇలా వెళ్తున్నారో నాకు తెలీదు.

చాలాకాలం తర్వాతనుకుంటాను. గుడి కట్ట డానికి ఇటుకలు కావాలని మా ఇంటికి వస్తే ఈ ప్రశ్నే వేసేను. నేనూ ఒక ఇటుక ఇచ్చాననుకోండి. అయినా ఇక్కడ నుంచి ఇటుకలు మోసుకెళ్ళడ

నీ పేరు సీత కాబట్టే నువ్వు రాముడిని పూజిస్తున్నావు అనేవారు నా ఫ్రెండ్సిద్దరూ. అదెంత వరకూ నిజమో ఇప్పటికీ నాకు తెలియలేదు.

మా ఊరు పట్నమూ కాదు. పల్లే కాదు. మధ్యస్తంగా వుంటుంది. డిగ్రీ కాలేజీ వుంది. వుందని కాబోలు నేనూ జాయినయ్యాను. నాకు చదువుంటే ఇంట్రస్ట్ లేదు. మధ్యలోనే మానేశాను. ఊరు చివర రామాలయానికి మాత్రం వారానికోసారి తప్పకుండా వెళ్ళేదాన్ని.

వీథిలో ఏ దైవకార్యాలు జరిగినా మా ఇల్లే కేంద్రంగా వుండేది. పాపం మగపిల్లలు కూడా నా దగ్గర ఎటువంటి నంగిరి వేషాలు వేసే వాళ్ళు కాదు. నేనూ వయసులోనే వున్నా, పెద్ద తరహాగా చూసేవారు. వినాయక నవరాత్రులు, గీతా పారాయణాలు, సత్యసాయి సంకీర్తనలూ

మేంటో నాకు అప్పట్లో అర్థం కాలేదు. "అందరు దేవుళ్ళకీ చాలా గుళ్ళు వున్నాయి కదా! పుట్టిన ఊర్లో అయినా రాముడికి గుడిలేక పోతే ఎలా ఆంటీ? అందుకే ఇదంతా" అన్నాడు ఓ అబ్బాయి. నన్ను 'ఆంటీ' అన్నందుకు కొంచెం కోపం వచ్చినా, గుడి కోసం ఆ అబ్బాయి చెప్పిన జవాబు నచ్చటంతో నేనా విషయం పట్టించుకోలేదు. ఆ అబ్బాయి చెప్పింది కూడా నిజమే అనిపించింది.

[రైటర్స్ వర్క్‌షాప్ తయారుచేసిన వర్ధమాన  రచయిత కథ]

# రామా! కనవేమిరా?

– ఎ.జె. శాస్త్రి


ఈ మధ్య మా అమ్మకి నా పెళ్ళి విషయంలో చింత ఎక్కువై పోయింది. తను చచ్చిపోతా నని బెంగగా వుందట. దైవభక్తి ఎక్కువగానే వున్నా నాక్కూడా పెళ్ళి తొందరగా అయిపో వాలనే అనిపించేది.

ఆ రోజు ఇప్పటికీ నాకు గుర్తే. నా పెళ్ళి చూపుల రోజు. నేను ఉదయం లేస్తూనే శ్రీరాముడికి నమస్కరించుకున్నాను. తలంటు పోసుకున్నాను. ఈ రోజు కోసమని మూడు రోజుల క్రితమే డ్రస్సు రెడీ చేసుకున్నాను. పట్టు పరికిణీ, వోణీ. బ్లౌజ్ మాత్రం మేచింగ్ లేకపోవటంతో స్థాయి ప్రభని అడిగేను. అవన్నీ తొడుక్కొని రాముడి గుడికి వెళ్ళొచ్చాను. నేను వెళ్ళే ముందే మా అమ్మ నాకు దిష్టితీసి దిగ దూడ్చింది.

అబద్ధం కాదు గానీ, అందరూ నేను అందం గానే వుంటానంటారు. కొందరేమో – కొంచెం మెరుగులు దిద్దితే అపరంజి బొమ్మలా వుంటా నంటారు.

## 1992వ సంవత్సరం:

పెళ్ళయిన మూడేళ్ళ వరకూ పిల్లలు పుట్ట లేదు. ఏమేనా జాగ్రత్తలు తీసుకుంటున్నారా అని అడిగేరు చాలా మంది. అలాంటివేవీ



నాకు తెలీదనే చెప్పేదాన్ని. నిజంగానే నాకు తెలీదు కూడా. కొందరు పిల్లలు పుట్టటం ఆల స్యమైతే "కేర్ తీసుకుంటున్నాం" అని చెప్తారట. అందుకే వాళ్ళు నన్నలా అడిగుంటారు. మా వారికెప్పడూ క్యాంపులవటమే ఈ ఆలస్యానికి కారణమని కొంత  మంది తీర్మానం కూడా చేసేశారు.

ఏమైనా ఈ ఏడాదే నేను తల్లినయ్యాను. బాబును చూసిన బంధువులందరూ అంతా రామం పోలికే  అన్నారు. మొత్తానికి శ్రీరా ముడు నా మొర ఆలకించాడనిపించింది. పవన్ అని పేరు పెట్టుకున్నాం.

మా వారు చాలా మంచివారు. పెళ్ళొయ్యాక నా రామభక్తి ఎక్కువవటం మాత్రం ఆయనకి కొంచెం  చికాకు అనిపించేది. అయినా ఆయనకి నెలలో సగం రోజులు క్యాంపులే కదా. అందువల్ల నా  పూజలకి ఇబ్బంది లేకపోయింది. అందులో, అదేమిటో గానీ ఈ మధ్య నా సపోర్టర్స్ ఎక్కువైపోయారు. అప్పడెప్పడో గుడి కడతామని చెప్పారా. ఇంతవ రకూ కట్టనే లేదు. కుదరలేదట పాపం. ఇక్కడ సిటీలో కూడా మా కాలనీ కొచ్చి చందాలడ గటం, పేపర్లు పంచటం చేస్తూనే వున్నారు. నేనీ సిటీకి కొత్తకదా! అందువల్ల నేను మొదటి నుంచీ రామభక్తురాలినే నన్న సంగతి వీళ్ళకు తెలీదు.

మా ఆయనకి ఒక ఫ్రెండ్ వుండేవాడు పేరు మదన్. నాకు అన్నదమ్ములు లేని లోటు తెలియనిచ్చేవాడు కాదు. మరి అతగాడి సాంగ త్యమో ఏంటో తెలీదుగానీ మదన్‌లాగే మా వారూ గెడ్డం పెంచుకోవటం ప్రారంభించారు. ఎంత తీయమన్నా ఆ గెడ్డం మాత్రం తీసే వారు కాదు. మదన్ వాళ్ళయితే అలా గెడ్డాలు పెంచుకుంటారట. ఈయనకెందుకు చెప్పండి. అయితే, ఏ మాటకామాటే చెప్పకోవాలి. మా వారు అసలే తెల్లగా వుంటారేమో చూడటానికి ఆ గడ్డం మరీ ముచ్చటగా వుండేది. అయినా నేను వూరుకునే దాన్ని కాదు. ఆయన నా భక్తిని 'చాదస్తం' అన్నప్పడల్లా నేనాయన గడ్డం మీద  దాడి చేసేదాన్ని. ఇవన్నీ పవన్ పుట్టే వరకే లెండి. ఆ తర్వాత మా ఇద్దరికీ పవన్ తోటిదే లోకం  అయికూర్చుంది.

ఈ మధ్య మదన్ అన్నయ్య ఇంటికొచ్చినప్ప డల్లా టీ.వీ. చూస్తూ ఇద్దరూ రాముడి గురించే మాట్లాడుకుంటున్నారు. నాకు ఆశ్చర్యం వేసేది. వీళ్ళకెప్పడు ఇంత భక్తి పెరిగిందా అని. వాళ్ళ మాటలు మాత్రం పూర్తిగా నాకు అర్థం అయేవి కావు. మా వారిని అడిగినా "నీకు తెలీదు సీతా ఇవి చాలా లోతైన విషయాలు" అనేవారు. "చెల్లెమ్మా.."అంటూ మదన్ ఏదో చెప్పబోయే వాడు. ఈయనగారు చెప్పనిస్తేనా తనకా రాజ కీయాలన్నీ ఏం తెలుస్తాయి లేరా అని అడ్డు వచ్చేవారు. నాకు బాధ అనిపించేది. అనిపించ దూమరి. చిన్నప్పటి నుంచీ నాకు రాముడంటే భక్తని ముందే  చెప్పేను. అటువంటి రాముడి గురించి మాట్లాడితే రాజకీయాలంటారెందుకో నాకు తెలిసి చచ్చేది  కాదు. అయినా నాకెం దుకులే అని నా పనిలో నేనుపడిపోయేదాన్ని.

పవన్ పుట్టేక ఈ రాబోయే సంక్రాంతే మాకు పెద్ద పండగ. మా ఊరెళ్ళి పండగ చేసుకో వాలనేదే నా కోరిక. కానీ అంత అదృష్టం మా అమ్మ నాకు మిగల్చలేదు. తన మనవడిని చూసుకునే భాగ్యం ఆవిడకీ లేకపోయింది. ఏమైనా ఈసారి పండగకి క్యాంపులు లేకుండా చూసుకోమని మా వారికి ముందే వార్నింగ్ ఇచ్చాను.

"సీతా వెరీ గుడ్ న్యూస్" అంటూ వచ్చారా యన.

"ఏంటండీ"

"నాకు నెక్స్ట్‌మంత్ నుంచి మరి క్యాంపు లుండవ్. ఇదే ఆఖరు. బాంబే వెళ్ళి రావాలి నాల్రోజుల్లో వచ్చేస్తాను. న్యూ ఇయర్ నుంచి ఇక్కడే,గోడౌన్‌లోనే డ్యూటీ. మా బాస్ ఈ రోజే చెప్పాడు. వింటున్నావా?" ఆనందంగా చెప్పేరు మా వారు.

"అమ్మయ్య, పోన్లెండి. ఇంటి పట్టునుం టారు. ఆ రామచంద్రుడికి ఎన్నాళ్ళ నుంచి మొక్కుకుంటున్నానో"

"పాపం ఈసారి క్యాంపులకి ఆ మదన్‌గాడు ఒక్కడే వెళ్ళాలి"

"పోన్లెండి. మదన్ అన్నయ్యకి ఇంకా పెళ్ళి కాలేదు కదా. హాయిగా తిరుగుతాడు"అన్నాను నేను.

ఎప్పడు ఏ క్యాంపుకి వెళ్ళినా మా వారూ, మదన్ కలిసే వెళ్తుంటారు. అదీ మా ఆయన బాధ. ఏమైనా మా వారికి ఆ క్యాంపుల బాధ తప్పతున్నందుకు నాకు చాలా ఆనందం వేసింది. ఆ రోజే  రాముడి గుడికివెళ్ళి ఓ

కొబ్బరికాయ కొట్టేను.

*** నాలుగే రోజులన్నారా. వారం రోజులైనా బొంబాయి నుంచి రాలేదాయన. ఓ రోజు మదన్ అన్నయ్య, ఇంకో పెద్దాయన కలిసి మా ఇంటికొచ్చేరు. మదన్‌ని వెంటనే పోల్చుకోలేకపోయాను. హిందీ సినిమా ఏక్టర్‌లా మీసాలతో సహా గెడ్డం తీసేశాడు.

"చెల్లెమ్మా. ఇతనే మా ఆఫీసు బాస్"

"నమస్తే' పైటకప్పకుంటూ చేతులు జోడిస్తూ అడిగాన్నేను,"ఆయనే రన్నయ్యా"అని.

"నువ్వు ధైర్యంగా వుండాలి చెల్లెమ్మా. మేం చెప్పింది జాగ్రత్తగా విను. రామం మరింక రాడు..."

ఆ తర్వాత మాటలు నాకు వినిపించలేదు.

"నువ్వా వింటూనే వున్నావుగదమ్మా. అంతటా గొడవలు జరుగుతున్నాయి. వాటికి రామం కూడా బలైపోయాడు. మదన్ ఎలాగో తప్పించుకుని బైటపడ్డాడు" క్లుప్తంగా చెప్పాడు వాళ్ళ ఆఫీస్ బాస్.

నా కళ్ళంట నీళ్ళు రాలేదు. నోట మాట ఎప్పడో ఆగిపోయింది. అప్పటికే చుట్టు పక్కల వాళ్ళంతా చేరారు. విషయం అందరికీ అర్థమైపోయింది. ఎవరికితోచిన శాపనార్థాలు వాళ్ళు పెడుతున్నారు.

ఎక్కడ నుంచి ఎక్కడికి వెళ్తున్నారో, ఎవర్ని తిడుతున్నారో, అసలెవర్ని తిట్టాలో ఏమీ తెలీటం లేదువాళ్ళకి. అందరిలోనూ ఒకటే బాధ. నా భర్త రామాన్ని అనవసరంగా పొట్టన పెట్టుకున్నారనే బాధ. కొందరు మదన్ దగ్గరకు వెళ్ళి అన్నీ వివరంగా గుచ్చి గుచ్చి అడుగుతున్నారు. ఇంకొందరైతే తాము పేపర్లలో చదివిన విషయాలకి కొంత జోడించి మరీ కథలు చెపుతున్నారు. ఆ మూకని తప్పించుకుని తానెలా బైట పడిందీ, తన కళ్ళెదుటే రామం ఎలా కూలబడిందీ చెప్పలేక చెప్తున్నాడు మదన్.

నాకెవరో కొంచెం నీళ్ళు తాగించారు. ఇంకెవరో ఏడుస్తున్న పవన్‌ను ఎత్తుకున్నారు. వాడి మొహం చూసైనా నేను ధైర్యంగా వుండాలంటున్నారు. ఇంతలో నా చేతుల్లో ఏదో కవర్ వుంచి నా తల నిమిరి వెళ్ళిపోయాడు వాళ్ళ బాస్. కొద్ది తేడాలో అందరూ అతన్ని అనుసరించేరు.

నేనూ, పవన్ మిగిలాం.

ఈ కథా రచయిత శ్రీ శాస్త్రి ఆంధ్రజ్యోతి (హైద్రాబాద్)లో పార్ట్‌టైమ్ సబ్ ఎడిటర్‌గా ట్రయినింగ్ పొందుతూ, యండమూరి వీరేంద్రనాథ్ నిర్వహిస్తున్న రచయితల వర్క్‌షాప్‌లో శిక్షణ పొందుతున్నారు. ఈయన కథలు, వ్యాసాలు, సమీక్షలు గత నాలుగు నెలల్లో వివిధ పత్రికల్లో ప్రచురింపబడ్డాయి.

'రామా! కనవేమిరా' మా కార్యాలయానికి అందిన పదిరోజులకు, 3.3.93 అర్థరాత్రి – జ్యోతి కార్యాలయంనుంచి ఇంటికి వెళ్తూ శ్రీ శాస్త్రి స్కూటర్ ప్రమాదంలో మరణించారు.

ఆ వర్థమాన రచయిత అకాల మృతికి సంతాపం ప్రకటిస్తూ ఆయన ఆఖరి కథని ప్రచురిస్తున్నాం. – ఎడిటర్

ఎదురుగా గోడ మీద మాత్రం రాముడు బాణం సంధిస్తున్న ఫోటో వేలాడుతూనే వుంది.

## *** 2002వ సంవత్సరం

పవన్ హైస్కూల్ చదువుకొచ్చేడు. నాకు రాముడిని పూజించేటంత టైమ్ వుండడం లేదు. భక్తి పాలు కూడా తగ్గిపోయింది. దేవుడి గదిలోకి వెళ్ళటం లేదు. చిత్రం ఏమిటంటే నా చుట్టూ భక్తులు పెరిగిపోయారు.

కాలనీలో రోజూ ఉదయాన్నే రామనామ సంకీర్తన చేస్తూయువకులంతా తిరుగుతున్నారు.

రాముడి దేవాలయాలు నిర్మించటానికి చారిత్రకాధారాలున్న క్రీ.శ. 420 ప్రాంతాలని ప్రభుత్వం గుర్తించిందట. అందులో మా పవన్ చదివే హైస్కూల్ కూడా ఒకటి. ఇప్పటికి వాడికి మూడు రోజలై శలవులు. బడిని పడగొట్టి గుడి నిర్మించాలని అందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసేరట. అయితే ఈసారి కొందరు శివాలయం కట్టాలని పట్టుబట్టారట.

మళ్ళీ గొడవలయ్యాయి. పోలీసు కాల్పులు.

స్కూళ్ళన్నీ మూతబడ్డాయి.


మావారు పోయాక నేను మొదటిసారిగా మళ్ళీ దేవుడిగదిలోకి వెళ్ళాను. రాముడి ఫోటో బూజు దులిపాను. చిన్నపటంత పవిత్రంగా కాకపోయినా మనస్ఫూర్తిగా ప్రార్థించాను. వేడుకున్నాను.



# సి.నా.రె. ఛలోక్తులు

హైదరాబాద్‌లోని నాగార్జుననగర్ కమ్యూనిటీ హాల్‌లో డాక్టర్ సి.నారాయణరెడ్డిగారికి జ్ఞానపీఠ్ అవార్డ్ వచ్చిన సందర్భంగా సన్మానం జరిగింది. ఆ సభకు జస్టిస్ ఆవుల సాంబశివరావుగారు అధ్యక్షత వహించారు. ఆ సందర్భంగా సినారె వారిని సంబోధిస్తూ "మేధావుల సాంబశివరావుగారూ" అన్నారు. ఆ పిలుపుకి ఆవులవారి పెదవులపై ముసిముసి నవ్వులు మొలిచాయి. తెలుగునాట సాంబశివరావుగారికి మేధావిగా పేరుంది గదా!

– జగన్, హైదరాబాద్



– సేకరణ: డాక్టర్ ఎన్.గోపి